keratam.in
www.digital.keratam.in

కెరటం

శుక్రవారం, 05 మే 2023 పేజీలు 08



# పాత కొత్తగూడెంలో మంచినీటి
# సమస్యను పరిష్కరించాలి

- ఖాళీ బిందెలతో సిపిఎం ఆధ్వర్యంలో నిరసన
- ప్రజా సమస్యలను పట్టించుకునే తీరిక కౌన్సిలర్లకు లేదు
- సిపిఎం టౌన్ కార్యదర్శి లిక్కి బాలరాజు



**శామ్, మే04(కెరటం ప్రతినిధి)**
పాత కొత్తగూడెంలోని మూడు నాలుగు వార్డుల్లో మంచినీటి సమస్యను పరిష్కరించాలని సిపిఎం ఆధ్వర్యంలో మహిళలు ఖాళీ బిందెలతో నిరసన తెలియజేశారు. కనీసం ప్రజల దాహార్తిని తీర్చలేని కౌన్సిలర్లు మాకొద్దు అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం టౌన్ కార్యదర్శి లిక్కి బాలరాజు మాట్లాడుతూ జిల్లా కేంద్రానికి కూత వేటు దూరంలో ఉన్న పాత కొత్తగూడెంలో ప్రజలు మంచినీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం కిన్నెరసాని పైపు ద్వారా వచ్చే నీళ్ల మీద ఆధారపడి ప్రజలు తమ దాహార్తిని, ఇంటి అవసరాలను తీర్చుకుంటున్నారని, కానీ కిన్నెరసాని పంపు చుట్టంచూపున 20 రోజులకు ఒకసారి రావడంతో వేసవికాలంలో నీళ్ల కోసం ప్రజలు పడుతున్న బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.



నీళ్లు లేక ఒక్క పూట స్నానం చేయడానికి కూడా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. గతంలో అనేకసార్లు కౌన్సిలర్లు మున్సిపల్ అధికారుల దృష్టికి మంచినీటి సమస్యను పరిష్కరించాలని ప్రజలు మొరపెట్టుకున్న ప్రయోజనం లేకుండా పోయిందని ఆయన విమర్శించారు. పాత కొత్తగూడెంలో మంచినీటి సమస్యతో పాటు డ్రైనేజీ, అంతర్గత సిసి రోడ్లు, వీధిలైట్ల సమస్య ఉన్నప్పటికీ కౌన్సిలర్లు మాత్రం పట్టించుకోవడంలేదని ఆయన విమర్శించారు. ప్రజా సమస్యలు పట్టించుకోలేనంత బిజీగా కౌన్సిలర్లు ఉన్నారని ఆయన ఎద్దేవా చేశారు. ప్రజా సమస్యలు పట్టించుకోని కౌన్సిలర్లు ప్రజలకు అవసరమా అని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు, స్థానిక కౌన్సిలర్లు స్పందించి మూడు నాలుగు వార్డులలో మంచినీటి సమస్యను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో మున్సిపల్ కార్యాలయం, కౌన్సిలర్ ఇళ్లను ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం టౌన్ కమిటీ సభ్యులు ఆవుల శ్రీరాములు, నాయకులు కుక్కల ముత్తేష్, ఆవుల లక్ష్మి, చంద్రకళ, సాయి భాస్కర్, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

### గంజాయి అక్రమ రవాణా కేసులో
## నల్గురికి కఠిన కారగార శిక్ష

**శామ్, మే04(కెరటం ప్రతినిధి)**
గంజాయి అక్రమ రవాణా కేసులో నల్గురికి కఠిన కారాగార శిక్ష విధిస్తూ కొత్తగూడెం మొదటి అదనపు జిల్లా, సేషంట్స్ జడ్జ (స్పెషల్ జడ్జ ఎన్ డి పి ఎస్ యాక్ట్) గురువారం ఎం.శ్యాం శ్రీ తీర్పు చెప్పారు. భద్రాచలం పోలీస్ వారు 2018-10-28 న వాహన చెకింగ్ చేస్తుడగా సిఆర్పిఎఫ్ క్యాంపు వద్ద కుంట నుండి హైదరాబాద్ వెళ్ళే ఏ పి ఎస్ ఆర్ టి సి ఆర్టీసీ విజయవాడ డిపో బస్సు నేం. ఏపీ 29 3554 లో 15 ప్యాకెట్ల గంజాయి 69 కిలోల గంజాయి వాటి విలువ రు.3,45000, ఏడుగురు నేరస్తులను పట్టుకొని విచారించగా ఒరిస్సా రాష్ట్రానికి చెందిన మల్కాన్ గిరికి చెందిన గోపాల్ మండల్, దీపాంకర్ యస్ నామా, సంతోష్ సర్కార్, హైదరాబాద్ కు చెందినఅలీ ఖాన్,రాజీవ్ కుమార్ పటేల్, పులిమెట్ల చింతంగిపల్లి కి చెందిన స్వామి సర్కార్, మల్కాన్ గిరి కి చెందిన సమూలీ ముండా లను విచారించగా వారు నేరము ఓ ప్పుకున్నారని పంచనామా ద్వారా ఆట్టి గంజాయి ప్యాకెట్లను సీజ్ చేసి అప్పటి భద్రాచలం టౌన్ పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ జి.యేసోబుకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకున్నాడు .అప్పటి ఇన్స్పెక్టర్లు పి.సత్యనారాయణ రెడ్డి ఇన్వెస్టిగేషన్ చేయగా, అప్పటి ఇన్స్పెక్టర్ కే.వినోద్ కోర్టులో చార్జిషీటు దాఖలు చేశారు .కోర్టులో 08 సాక్షులను విచారించారు. (ఏ5కు రాజీవ్ కుమార్ పటేల్ కు 2023 ఫిబ్రవరి 28న ఈ కోర్టులో 10 సంవత్సరముల కఠినకారకార శిక్ష లక్ష రూపాయల జరిమానా విధించారు). ఈ రోజున గోపాల్ మండల్, దీపాంకర్కర్ ఎస్ నామ, సంతోష్ సర్కార్, సమూలీ ముండాలకు ఒక్కొక్కరికి 10 సంవత్సరాల కఠిన గారగార శిక్ష మరియు ఒక లక్ష రూపాయలు జరిమానా నాల్గురికి విధిస్తూ తీర్పు చెప్పారు. అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కుమ్మరి రామారావు ప్రోసీక్యూషన్ నిర్వహించారు.లైజాన్ ఆఫీసర్ ఎం. హరి గోపాల్, భద్రాచలం కోర్టు డ్యూటీ ఏఎస్ఐ గంజి శశిధర్ సహకరించారు.

# లోడింగ్ సామర్థ్యాన్ని పెంచాలి

- బొగ్గు రవాణా వేగవంతానికి సి.హెచ్.పి.ల సామర్థ్యం 133 మిలియన్ టన్నులకు పెంపుదల
- ఈ ఏడాది ప్రస్తుత 10 ప్రధాన సి.హెచ్.పి.లకు అదనంగా మరో మూడింటి నిర్మాణం
- మందమర్రి వద్ద రైల్వే సైడింగ్, సి.హెచ్.పి. నిర్మాణం
- బొగ్గు రవాణా సి.హెచ్.పి.లపై చైర్మన్, ఎండీ ఎన్.శ్రీధర్ ప్రత్యేక సమీక్ష




2

### అభద్రత భావాలతో నలిగిపోతున్న
## కార్యదర్శులు

- అయోమయ నిస్సాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్న దుస్థితి
- న్యాయమైన సమస్యలు తక్షణమే పరిష్కరించాలి
- కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న
- పంచాయతీ కార్యదర్శుల ధర్నాకు సంఘీభావం

3

# లోడింగ్ సామర్థ్యాన్ని పెంచాలి

- బొగ్గు రవాణా వేగవంతానికి సి.హెచ్.పి.ల సామర్థ్యం 133 మిలియన్ టన్నులకు పెంపుదల
- ఈ ఏడాది ప్రస్తుత 10 ప్రధాన సి.హెచ్.పి.లకు అదనంగా మరో మూడింటి నిర్మాణం
- మందమర్రి వద్ద రైల్వే సైడింగ్, సి.హెచ్.పి. నిర్మాణం
- బొగ్గు రవాణా సి.హెచ్.పి.లపై చైర్మన్, ఎండీ ఎన్.శ్రీధర్ ప్రత్యేక సమీక్ష




**శామ్, మే04(కెరటం ప్రతినిధి)**

సింగరేణి సంస్థ మరో రెండేళ్లలో 85 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి రవాణాను లక్ష్యంగా పెట్టుకున్న నేపథ్యంలో బొగ్గు రవాణాలో కీలక పాత్ర పోషిస్తున్న కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్ (సి.హెచ్.పి)ల లోడింగ్ సామర్థ్యాన్ని ప్రస్తుత 109 మిలియన్ టన్నుల నుండి 133 మిలియన్ టన్నులకు పెంచాలని సంస్థ చైర్మన్, ఎండీ ఎన్.శ్రీధర్ ఆదేశించారు. హైదరాబాద్ సింగరేణి భవన్లో గురువారం నాడు ఆయన సింగరేణి వ్యాప్త సి.హెచ్.పి.లపై సింగరేణి డైరెక్టర్లు, జనరల్ మేనేజర్లు, సి.హెచ్.పి.లు అన్ని ఏరియా జనరల్ మేనేజర్లతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సింగరేణి వ్యాప్తంగా ఉన్న 10 ప్రధాన సి.హెచ్.పి.లు, గనుల వద్ద ఉన్న 16 పిట్ హెడ్ సి.హెచ్.పి.ల పనితీరును సమీక్షించారు. సింగరేణి సంస్థ ఈ ఏడాది 75 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యంతో పాటు మరో రెండేళ్లల్లో 85 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధనకు కొత్త గనులు తెరుస్తున్న నేపథ్యంలో ప్రస్తుతం ఉన్న సి.హెచ్.పి.ల బొగ్గు రవాణా సామర్థ్యాన్ని 2025-26 నాటికి 133 మిలియన్ టన్నులకు పెంచాలని అందుకు అనుగుణంగా కొత్త సి.హెచ్.పి.లను నిర్మించాలన్నారు. దీనిలో భాగంగా ఈ ఏడాది కనీసం 5 మిలియన్ టన్నులకు సామర్థ్యాన్ని పెంచాలన్నారు. దీనికోసం ఉప్పల్ సైడింగ్ వద్ద 2 మిలియన్ టన్నుల సామర్థ్యం గల సి.హెచ్.పి.ని, జీడికే-5 ఓపెన్ కాస్ట్ వద్ద 1 మిలియన్ టన్నుల సామర్థ్యం గల సి.హెచ్.పి.ని, ఒడిశా రాష్ట్రంలో గల నైనీ బొగ్గు బ్లాక్ బొగ్గు రవాణాకు ఈ ఏడాది కోసం 2 మిలియన్ టన్నుల సామర్థ్యం గల సి.హెచ్.పి.ని ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

అయితే రానున్న కాలంలో బొగ్గు ఉత్పత్తి 85 మిలియన్ టన్నులకు చేరనున్నది. కనుక, ముందస్తు ప్రణాళికలతో 2025-26 నాటికి ఏడాదికి 23 మిలియన్ టన్నుల సామర్థ్యం గల కొత్త సి.హెచ్.పి.లను నిర్మించాలని ఆదేశించారు. కొత్తగా ప్రారంభం కానున్న వీకే-7 ఓపెన్ కాస్ట్ గని వద్ద 10 మిలియన్ టన్నుల సామర్థ్యం గల సి.హెచ్.పి.ని ఒడిశా రాష్ట్రంలోని నైనీ వద్ద 10 మిలియన్ టన్నుల సామర్థ్యం గల సి.హెచ్.పి.తో పాటు రామగుండం-2 ఏరియాలో 5 మిలియన్ టన్నుల సామర్థ్యం గల సి.హెచ్.పి.ని నిర్మించాలని, దీనికి సంబంధించిన అనుమతులు, ప్రణాళికలు ఇప్పటి నుండే అమలు జరపాలని ఆదేశించారు. మందమర్రి వద్ద రూ.130 కోట్ల వ్యయంతో రైల్వే సైడింగ్ మరియు సి.హెచ్.పి.ల నిర్మాణం ప్రజల సౌకర్యం, పర్యావరణ హిత చర్యగా సింగరేణి సంస్థ మందమర్రికి సమీపంలో 130 కోట్ల రూపాయల వ్యయంతో ఒక రైల్వే సైడింగ్ మరియు సి.హెచ్.పి.ని నిర్మించాలని నిర్ణయించింది. గురువారం నాటి సమీక్షలో సంస్థ చైర్మన్, ఎండీ ఎన్.శ్రీధర్ ఈ మేరకు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం కేకే-1 ఓపెన్ కాస్ట్ గని నుంచి ఉత్పత్తి చేసే బొగ్గును అక్కడి నుంచి 12 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఆర్.కె.పి. సి.హెచ్.పి.కి రోడ్డు మార్గం ద్వారా రవాణా చేస్తున్నారు. ప్రజలు మరియు పర్యావరణ కోణంలో ఇది కొంత ఇబ్బందికరంగా ఉందని భావించిన



చైర్మన్ ఓపెన్ కాస్టుకు పక్కన కేవలం కిలోమీటర్ దూరం లో రైలు మార్గానికి ఆనుకొని మరో కొత్త సి.హెచ్.పి.ని నిర్మించాలని, అక్కడి నుండి బొగ్గు రవాణా చేయడం కోసం రైల్వే సైడింగ్ కూడా నిర్మించాలని ఆదేశించారు. ఫస్ట్ మైల్ కనెక్టివిటీ చర్యల్లో భాగంగా దీన్ని జులై 2024 పూర్తి చేయనున్నారు. ఈ నిర్మాణానికి సంబంధించి ఏపి విభాగం వారు ఏపి పనులు చేయాలన్న విషయంపై సంస్థ చైర్మన్ కాల పరిమితులను నిర్దేశిస్తూ ఆదేశాలు జారీ చేశారు.

వినియోగదారుల కోసం మరింత సన్నని బొగ్గు సింగరేణి సంస్థ ఉత్పత్తి చేస్తున్న బొగ్గులో దాదాపు 80 శాతం థర్మల్ విద్యుత్ కేంద్రాలకే సరఫరా అవుతుంది. అయితే ఇప్పటివరకు సింగరేణి సంస్థ తన సి.హెచ్.పి.ల ద్వారా 250 ఎం.ఎం. కన్నా తక్కువ సైజు గల బొగ్గును రవాణా చేస్తుంది. అయితే విద్యుత్ సంస్థల్లో కొందరు తమకు 100 ఎం.ఎం. కన్నా తక్కువ సైజు గల బొగ్గు కావాలని కోరుతున్నారు. దీనికోసం వారు టన్నుకు 17 రూపాయల చొప్పున అదనంగా ఛార్జీలు చెల్లించటానికి ముందుకొస్తున్నారు. ఈ నేపథ్యంలో సంస్థ చైర్మన్, ఎండీ ఎన్.శ్రీధర్ సి.హెచ్.పి.లలో ఇందుకు తగు మార్పులు చేసి, వినియోగదారులు కోరుతున్నట్లు ఇకపై 100 ఎం.ఎం. కన్నా తక్కువ సైజు గల బొగ్గును రవాణా చేయడానికి తగు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. దీనివల్ల సింగరేణికి అదనపు ఆదాయం సమకూరడమే కాక వినియోగదారులకు కూడా సౌకర్యవంతంగా ఉంటుంది. నాలుగు కొత్త గనుల నుండి 20 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి

అంతకు ముందు సంస్థ చైర్మన్, ఎండీ 2024-25లో ప్రారంభించనున్న నాలుగు కొత్త గనులపై అంశాల వారీగా సమీక్షించారు. నైనీ బొగ్గు బ్లాకు నుండి ఈ ఏడాది 50 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించాలని 2024-25 నుండి పది మిలియన్ టన్నుల బొగ్గు సాధించాలని పేర్కొన్నారు. మిగిలిన 3 కొత్త గనులకు రావాల్సిన ఉన్న అటవీ పర్యావరణ అనుమతులను జులై నాటికి సాధించాలన్నారు. వచ్చే ఏడాది నుండి వి.కె. కోల్ మైన్ నుండి 45 లక్షల టన్నులు, జె.కె. ఓపెన్ కాస్టు నుండి 20 లక్షల టన్నులు, గోలేటి ఓపెన్ కాస్టు నుండి 35 లక్షల టన్నులు బొగ్గు ఉత్పత్తి సాధించాలని తద్వారా మొత్తం మీద 20 మిలియన్ టన్నుల బొగ్గును కొత్త గనుల నుండి ఉత్పత్తి చేయాలని సూచించారు.

ఈ సమీక్ష సమావేశంలో డైరెక్టర్ ఫైనాన్స్, పా ఎన్.బలరామ్, డైరెక్టర్ ఈ అండ్ ఎం డి.సత్యనారాయణ రావు, డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్.వి.కె.శ్రీనివాస్, డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ జి.వెంకటేశ్వర్ రెడ్డి, అడ్వైజర్ మైనింగ్ డి.ఎన్.ప్రసాద్, అడ్వైజర్ ఫారెస్ట్రీ సురేంద్రపాండే, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ జె.ఆల్విన్, జనరల్ మేనేజర్ కోఆర్డినేషన్ ఎం.సురేష్, జనరల్ మేనేజర్ సీపీపీ సి.హెచ్.నరసింహరావు, జనరల్ మేనేజర్ మార్కెటింగ్ కె.సూర్యనారాయణ, జనరల్ మేనేజర్ (పి అండ్ పి) కె.కొండయ్య, జనరల్ మేనేజర్ (సి.హెచ్.పి.లు) స్వామినాయుడు, జనరల్ మేనేజర్ ఓపెన్ కాస్ట్ మైన్స్ వై.జి.కె. మూర్తి తదితరులు పాల్గొన్నారు..

# తెలంగాణ భరోసా సభకు తరలిరండి

## బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్

**శామ్, మే04(కెరటం ప్రతినిధి)**

తెలంగాణ భరోసా సభకు జిల్లా నుండి వేలాదిగా తరలి రావాలని బహుజన్ సమాజ్ పార్టీ ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ కోరారు.బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఈనెల 7వ తేదీన హైదరాబాద్‌లోని సరూర్ నగర్ స్టేడియంలో నిర్వహించే భహిరంగ సభ గోడ పత్రికలను గురువారం పార్టీ కార్యక్రమం వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆంకాంక్షలను నెరవేర్చడం కోసం బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు, ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి సోదరి మాయావతి 36మంది బీఎస్పీ ఎంపీలతో లోక్ సభలో తెలంగాణ బిల్లు ప్రవేశ పెట్టినప్పుడు మద్దతు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. 1300 అమరుల త్యాగాలతో ఏర్పడిన తెలంగాణలో



ఇప్పుడు కేవలం కేసీఆర్ కుటుంబం మాత్రమే భోగాలు అనుభవిస్తుంది అని ఆయన ఆరోపించారు. లీక్‌లు, స్కామ్‌లు, అవినీతి, మోసాలతో విసిగి వేసారిన తెలంగాణ ప్రజలకు భరోసా కల్పించేందుకు మాయావతి వస్తున్నారని ఆయన తెలిపారు.ఈ తెలంగాణ భరోసా సభకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, బహుజనులు వేలాదిగా తరలివచ్చి బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సాయి,నాగుల రవికుమార్,చెనిగారపు నిరంజన్ కుమార్,వంగా రవిశంకర్,సందేల సందీప్, తాటిపాముల హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సినీ రంగ మేరునగధీరుడు దాసరి..

**శామ్, మే04(కెరటం ప్రతినిధి)**



తెలుగు చలనచిత్ర రంగంలో దర్శకరత్న దాసరి నారాయణ రావు మేరునగధీరుడని ప్రముఖ నిర్మాత సి.కళ్యాణ్ కొనియాడారు. గురువారం హైదరాబాద్‌లోని ఫిలిం ఛాంబర్‌లో దర్శకరత్న దాసరి నారాయణరావు 76వ జయంతి సందర్భంగా తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామానికి చెందిన దాసరి పద్మ స్మారక యువజన సాంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యంలో దాసరి నారాయణరావు విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు చలనచిత్ర పరిశ్రమలో ఏ సమస్య వచ్చినా నేనున్నాంటూ దాసరి నారాయణరావు పెద్ద దిక్కుగా వ్యవహారించి పరిష్కారానికి కృషి చేసేవారన్నారు.దాసరి నారాయణరావు లేని లోటు చలనచిత్ర పరిశ్రమలో తీర్చలేనిదని, అభిమానులు ఆయన ఆశయ సాధనకు కృషి చేయడమే ఆయనకు ఆర్పించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. కార్యక్రమంలో దర్శక,నిర్మాతలు తమ్మారెడ్డి భరద్వాజ, రేలంగి నరసింహారావు, కాశీవిశ్వనాథ్, రాజా వన్నెంరెడ్డి, తుమ్మలపల్లి రామ సత్యనారాయణ, గుడా రామకృష్ణారెడ్డి, తాండవ కృష్ణ,జర్నలిస్ట్ ప్రభు,అడపాల వెంకటేశ్వరరావు, చింతలపాటి వెంకటేశ్వరరావు,గుమ్మా నరేష్,దుగ్గిదేవర అజయ్ కుమార్, పడాల సైదులు, పూల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# అభద్రత భావాలతో నలిగిపోతున్న కార్యదర్శులు

- అయోమయ నిస్సాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్న దుస్థితి
- న్యాయమైన సమస్యలు తక్షణమే పరిష్కరించాలి
- కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న
- పంచాయతీ కార్యదర్శుల ధర్నాకు సంఘీభావం



**శామ్, మే04(కెరటం ప్రతినిధి)**

అభద్రత భావాలతో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు నలిగిపోతున్నారని, అయోమయ నిస్సాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్న దుస్థితి నెలకొన్నదని, న్యాయమైన సమస్యలు తక్షణమే ప్రభుత్వం పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం కలెక్టరేట్ కార్యాలయం దగ్గర గ్రామ జూనియర్ పంచాయతీ కార్యదర్శులు డిమాండ్ పరిష్కారం కోసం ధర్నా నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు ధర్నాకు సంఘీభావన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యూనియన్ పంచాయతీ కార్యదర్శుల పరిస్థితి అయోమయ నిస్సాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నదని, భద్రత లేని జీవితాలు పర్మినెంట్ లేని జీతాలు అభద్రత భావాలతో నలిగిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా రిక్రూమెంట్ చేసిన జూనియర్ పంచాయతీ కార్యదర్శులు న్యాయమైన సమస్యల తక్షణమే పరిష్కరించాలని ాకాంగ్రెస్ పార్టీగా డిమాండ్ చేస్తున్నాం. రాష్ట్రం ఏర్పడితే నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని ఆశించినటువంటి యువతకు ఇప్పటివరకు కూడా నిరాశని మిగిలింది స్కాములు లీకేజీలు తప్ప అంత శూన్యం శ్రమను దోచుకుంటున్నారు దోపిడీ చేస్తున్నారు ఉద్యోగ రెగ్యులరైజేషన్ పై ప్రభుత్వం నిర్లక్ష్యం వ్యవహరించ కుండా ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వీరి న్యాయమైన సమస్యలను పరిష్కరించేందుకు తక్షణమే చర్యలు చేపట్టాలని కాంగ్రెస్ పార్టీకి డిమాండ్ చేస్తున్నాం ఈ పంచాయతీ సెక్రెటరీ వ్యవస్థలో 60 శాతం మహిళలు ఉన్నారు వారికి సరైనటువంటి ఆత్మగౌరవం మర్యాదలు కల్పిస్తూ మెటర్నటీ లీవ్ ఇవ్వాలి ఉద్యోగం క్రమదీకరణ చేయాలని డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు నాగోల్ శ్రీలక్ష్మి, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు లక్ష్మి,మహిళా కాంగ్రెస్ కార్యదర్శి పందాల సరిత,లక్ష్మీదేవి పల్లి మండలమహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రాజేశ్వరి,మహిళా కాంగ్రెస్ కార్యదర్శి గౌరీ, తదితరులు పాల్గొన్నారు.








## హామీని అమలు చేసి చిత్తశుద్ధి నిరూపించుకోవాలి

- పంచాయతీ జూనియర్ కార్యదర్శుల డిమాండ్లు న్యాయమైనవి
- దీక్షల శిభిరంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా

**శామ్, మే04(కెరటం ప్రతినిధి)**

అసెంబ్లీ సాక్షిగా గ్రామపంచాయతీల జూనియర్ కార్యదర్శులను క్రమబద్ధీకరిస్తానని ఇచ్చిన హామీని అమలు చేసి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ తన చిత్తశుద్దిని నిరూపించుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట గ్రామ పంచాయతీ జూనియర్ కార్యదర్శులు చేపట్టిన దీక్షల శిభిరాన్ని గురువారం ఆయన సందర్శించి కమ్యూనిస్టు పార్టీ, ఏఐటియుసి పక్షాన సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, పేస్కేలు ప్రకటించాలని పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న డిమాండ్ న్యాయమైందని, వారం రోజులుగా రాష్ట్ర వ్యాపితంగా వివిధ రూపాల్లో తమ నిరసనలు తెలుపుతున్నా ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయమన్నారు. జూనియన్ పంచాయతీ కార్యదర్శులకు సిపిఐ, ఏఐటియుసి అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. నాలుగేలుగా పంచాయతీ జూనియర్ కార్యదర్శులుతో ఊడిగం చేయించుకున్న ప్రభుత్వం వారి సమస్యలను, డిమాండ్లను ఎందుకు పరిష్కరించడం లేదని ప్రశ్నించారు. గ్రామ పంచాయతీలలో పంచాయతీ కార్యదర్శులు లేకుండా పరిపాలన పడకేసిందని, కార్యదర్శులను క్రమబద్ధీకరించి పేస్కేల్ నిర్ణయించాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వీరి సమ్మెను నివారించకుంటే ప్రజా సమస్యలు ఎలా పరిష్కారం అవుతాయని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సమ్మెను నివారించకుండా జాప్యం చేస్తూ కార్యదర్శుల ఉద్యమాన్ని సిపిఐ స్వీకరింస్తుందని స్పష్టం చేశారు.



## సింగరేణి ఆర్వో ప్లాంట్లు ఎవరి పాలైంది?

- ఆర్వో ప్లాంట్లలో మినరల్ వాటర్ దందా చేస్తుంది ఎవరు?
- ఎస్ ఓ టు జి ఎం కోటిరెడ్డికి మెమోరాండం
- ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఫహీమ్ దాదా

**శామ్, మే04(కెరటం ప్రతినిధి)**

కార్మిక ప్రాంతమైన రామవరం ప్రజలకు దాహం తీర్చడానికి సింగరేణి ఏర్పాటు చేసిన ఆరో ప్లాంట్లలో మినరల్ వాటర్ అమ్ముతూ దందా చేస్తున్నారని సింగరేణి ఎస్ఓ టు జిఎం కోటి రెడ్డిని కలిసి మెమోరాండం ఇవ్వడం జరిగింది అనంతరం ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఫహీమ్ దాదా మాట్లాడుతూ కార్మిక ప్రాంతమైన రామవరం ప్రజల కోసం ఆరో వార్డులో సింగరేణి సంస్థ ఏర్పాటు చేసిన ఆర్వో వాటర్ ప్లాంట్లలో వ్యాపారం చేస్తున్నారని రామవరం లో ఉన్న సింగరేణి కార్మికులకు రిటర్న్ కార్మిక కుటుంబాలకు స్వచ్ఛమైన మినరల్ వాటర్ అందుబాటులో ఉండాలని సింగరేణి సంస్థ తీసుకున్న మంచి నిర్ణయానికి కొంతమంది మినరల్ వాటర్ డబ్బులు తీసుకుని విక్రయిస్తున్నారని ఆయన ఆరోపించారు ఈ విధంగా పాలు పడుతున్న వారిపై తక్షణమే చర్యలు తీసుకొని రామవరం ప్రజలకు ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్ ద్వారా మినరల్ వాటర్ అందించాలని ఆయన కోరారు లేనియెడల సింగరేణి డైరెక్టర్ పా హెడ్ ఆఫీస్ ముందు నిరసన కార్యక్రమం చేపడతామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో హనీఫ్,ఖయ్యూం, హేమంత్, రణదీర్, గిరిప్రసాద్, రసూల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతివ్యక్తి ఆదర్శంగా జీవించేందుకే

# సంస్కృతి, సాంప్రదాయాలు

- విభిన్న సంస్కృతులకు కొత్తగూడెం పట్టణం నిలయం
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు
- మధురబస్తిలో ఉత్సాహంగా పోచమ్మతల్లి విగ్రహ ప్రతిష్టాపన మహెూత్సవం



**శామ్, మే04(కెరటం ప్రతినిధి)**

ప్రతివ్యక్తి ఆదర్శంగా జీవించేందుకు మన పూర్వికులు నాటి నుంచి వస్తున్న ఆచార, వ్యవహారాలు, సంస్కృతి, సాంప్రదాయాలు దోహదప డతాయని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం పట్టణం, మధురబస్తిలోని శ్రీశ్రీశ్రీ బంగారు పోచమ్మతల్లి విగ్రహ, యంత్రప్రతిష్టాపన మహెూత్సవం గురువారం కన్నుల పండువగా జరిగింది. వార్డు కౌన్సిలర్ నేరెళ్ళ సమైక్య, వార్డు పెద్దలు పిడుగు శ్రీనివాస్, ఆలయ కమిటి ఆహ్వానంమేరకు కూనంనేని, సాబీర్ పాషా ముఖ్యఅతిదులుగా హాజరయ్యారు. ప్రతిష్టమహెూత్సవ కార్యక్రమాన్ని తిలకించిన అనంతరం వార్డు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జరిగిన మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ విభిన్న సంస్కృతులు, సంప్రదాయాలకు కొత్తగూడెం పట్టణం నిలయంగా ఉందని అన్నారు. మన పూర్వీకులు నేర్పిన సంస్కృతి, సాంప్రదాయాలను ఆచరిస్తూనే భావితరాలను అందించడం అభినందనీయమన్నారు. ప్రజాస్వామ్య, లౌకిక, గణతంత్ర భారతదేశంలో అన్ని కులాలు, మతాలు ఒకరినొకరు గౌరవించుకుంటూ ముందుకు సాగితేనే సమాజం అభివృద్ధి సాధిస్తుందని, విద్వేశాలు లేని సమాజం నిర్మించబడుతుందని పేర్కొన్నారు. ప్రజలను సన్మార్గంలో నడిపించేందుకు ఆద్యాత్మికతవైపు, భక్తిమార్గంవైపు పయనించాలని తద్వారా మానవ సంబంధాలు మెరుగుపడతాని పెద్దలు సూచించారనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. అనంతరం గ్రామ, ఆలయ కమిటి ఆధ్వర్యంలో నేతలను శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో బానువెంకట్, బిక్కు, ప్రపేమక్కుమార్, శ్రీనివాస్, సరోజ తదితరులు పాల్గొన్నారు.



## వేసవి క్రీడా శిబిరాల ద్వారా

# మంచి క్రీడాకారులుగా ఎదగాలి

**కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ సీతాలక్ష్మి**



**శామ్, మే04(కెరటం ప్రతినిధి)**

తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ పర్యవేక్షణలో కొత్తగూడెం త్రీ ఇంక్లైన్ గ్రౌండ్ నందు స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 14 సంవత్సరాల లోపు బాల, బాలికల రెజ్లింగ్ వేసవి శిక్షణ శిబిరం ఏర్పాటు చేయగా పట్టణంలోని పలు ప్రాంతాల నుండి 50 మంది బాల,బాలికలు ఈ శిక్షణ శిబిరంలో పాల్గొన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, అతిథిగా జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్, చైర్మన్, టీ.బీ.జీ.కే.ఎస్ 11మెన్ కమిటీ నెంబర్ కాపు కృష్ణ వేసవి శిక్షణ శిబిరాన్ని, రిబ్బన్ కట్ చేసి లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కాపు సీతాలక్ష్మి శిబిరంలో పాల్గొన్న బాలబాలికలం దరినీ అభినందించారు. అనంతరం ఆమె మాట్లా డుతూ బాలబాలికలు ప్రతి ఒక్కరూ ఈ వేసవి శిక్షణ శిబిరాన్ని సద్విని యోగం చేసుకొని చదువుతో పాటు క్రీడల్లో రాణించి జిల్లాకు మంచి పేరు తేవాలని, ఈ శిక్షణ శిబిరంలో బాలబాలికలు అందరూ సద్విని యోగం చేసుకునే విధంగా వారి తల్లిదండ్రులు ప్రోత్సహించాలని సూచించారు. జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ చైర్మన్, టీ బి.జి.కే.ఎస్ 11మెన్ కమిటీ మెంబర్ కాపు కృష్ణ మాట్లాడుతూ క్రీడలు మనం ఆరోగ్యంగా ఉండేందుకు, ఉల్లాసంగా ఉండేందుకు ఎంతో ఉపయోగపడతాయని, అందుకొరకు వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని, బాలబాలికలంతా మంచి పోషకాహారం తీసుకుంటూ ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందువలన పలు జాగ్రత్తలు తీసుకుంటూ శిబిరాన్ని కొనసాగించాలని సూచించారు. జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, వేసవి శిక్షణ శిబిరం క్యాంప్ ఇంచార్జి పి.కాశీ హుస్సేన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో 3 ఇంక్లైన్ గ్రామపంచాయతీ సర్పంచ్ ఆంగోత్ మోతి, ఎంపీ.టీ.సీ బోడ శారద, క్రీడా సంఘాల ప్రతినిధులు, సీనియర్ కరాటే మాస్టర్ ఐ.ఆదినారాయణ, జిల్లా కిక్ బాక్సింగ్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు జి.కృష్ణ, జిల్లా కిక్ బాక్సింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నిహారిక, కొత్తగూడెం నేతాజీ వ్యాయామశాల కోచ్ కే.కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.






## వీఓఏలకు రూ.26వేల వేతనం చెల్లించాలి

- వీఓఏలతో ఊడిగం చేయించుకుంటున్న ప్రభుత్వానికి వారి సమస్యలు పట్టవా
- ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి నరాటి ప్రసాద్

**శామ్, మే04(కెరటం ప్రతినిధి)**

తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ పేదరిక నిర్మూల సంస్థలు పనిచేస్తున్న ఐకేపీ వీఓఏలను సెరు ఉద్యోగులుగా గుర్తించాలని, అప్పటి వరకు రూ.26వేల కనీస వేతనం చెల్లించాలని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి నరాటి ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డిమాండ్ల పరిష్కారంకోరుతూ వీఓఏలు బస్టాండ్ సెంటర్లో చేపట్టిన నిరసన దీక్షలు గురువారం నాటికి 18వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలను నరాటి సందర్శించి సంఘీభావం తెలిపారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ఐకేపీ, విఓఏలు రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మె నిర్వహిస్తున్నప్పటికీ ప్రభుత్వం వారి సమస్యలను పరిష్కరించకుండా, చర్చలకు ఆహ్వానించకుండా మొండిగా వ్యవహరిస్తోందన్నారు. గ్రామీణ పేదరిక నిర్మూల సంస్థలో రాష్ట్ర వ్యాప్తంగా 18వేల మంది వీవోఏలు గ్రామ సంఘాలకు సహాయకులుగా పనిచేస్తున్నారని, 19 ఏండ్లుగా ప్రభుత్వాలకు ఊడిగం చేస్తున్నప్పటికి ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం సరైందికాదన్నారు. కేవలం రూ.8,900వేతనం మాత్రమే చెల్లించి చేతులు దులుపుకుంటున్నారని, ఎన్నికల సమయంలో టీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలుకోసం ఎనిమిదిన్నరేళ్ళుగా ఎదురుచూస్తున్నారన్నారు. వీఓఏలకు ఉద్యోగ భద్రత కల్పించడంతోపాటు రూ.10లక్షల ప్రమాద భీమా సైకర్యం కల్పించాలని, సెర్ప్ సంస్థ నుంచి గుర్తింపు కార్డులు ఇవ్వాలని, గ్రేడింగ్ విధానం రద్దు చేసి నేరుగా వారి ఖాతాలో వేతనాలు జమచేయాలని డిమాండ్ చేశారు. వీఓఏలకు ఏఐటియుసి అండగా ఉంటుందని ప్రభుత్వం స్పందించుంటే సమ్మెను మరింత ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఆయన వెంట ఏఐటియుసి జిల్లా కార్యదర్శి కంచర్ల జమలయ్య తదితరులు ఉన్నారు.



## అమ్మ దీవెనలతో చల్లగా ఉండాలి

- కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు
- ఘనంగా బంగారు పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట
- కార్యక్రమానికి హాజరై, పూజలు చేసిన ఎమ్మెల్యే వనమా

**శామ్, మే04(కెరటం ప్రతినిధి)**

అమ్మ దీవెనలతో అందరూ చల్లగా ఉండాలని, ప్రజలందరికీ మంచి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని, అందరూ సుభిక్షంగా విలసిల్లాలని కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ఆకాంక్షించారు. కొత్తగూడెం మున్సిపాలిటీ 30వ వార్డులో బంగారు పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు హాజరై, అమ్మవారికి పూజలు చేసి, అమ్మవారి దీవెనలు తీసుకొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వనమా వెంట మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, స్థానిక కౌన్సిలర్ నేరెళ్ల సమైక్య, కో ఆప్షన్ సభ్యురలు దుంపల అనురాధ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎం.ఏ.రజాక్, బూసి, పూర్ణ, మెరుగు అనసూయ, పిడుగు శీను మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

